పోలీసు మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన మోహన్ నాయకర్, జయప్రకాష్ కుటుంబ సభ్యులకు ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి చిత్తూరు పోలీస్ యూనియన్ ప్రెసిడెంట్ ఉదయకుమార్ సమక్షంలో రూ.1,00,000లు కార్పస్ ఫండ్‌చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

198 పల్లెల్లో పర్యటించిన మంత్రి పెద్దిరెడ్డి

లోకేష్ పాదయాత్రకు, జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది

8మంది చనిపోయినా సభను కొనసాగిస్తాననడం అధికారంలోకి రావాలన్న చంద్రబాబు ఆరాటానికి నిదర్శనం : పెద్దిరెడ్డి

పలు ప్రారంభోత్సవాల్లో మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- చౌడేపల్లి: మండలంలోని పలు గ్రామ సచివాలయాలు, ఆర్బికేలు, వెల్నెస్ సెంటర్లను రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. పల్లెబాట కార్యక్రమంలో మొదటిరోజు మండలంలోని అంకుతోటపల్లి నుండి ప్రారంభించి మొత్తం 40పల్లెలు పర్యటించారు. ఈపర్యటనలో మంత్రి ప్రతిఒక్కరి సమస్యను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. పుంగనూరు మండలంలో ముగిసిన పల్లెబాట కార్యక్రమం ఇప్పటివరకు పుంగనూరు నియోజకవర్గంలో 198 పల్లెల్లో మంత్రి పెద్దిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు కందుకూరు సభలో జరిగిన విషాదంపై స్పందించారు. మంత్రి మాట్లాడుతూ ఈ ఘటనలో 8 మంది మతి చెందడం, అనేక మంది గాయపడడం బాధాకరం అన్నారు. ఒకపక్కన సొంత పార్టీ కార్యకర్తలు చనిపోతే, అందరూ ఇక్కడే ఉన్నండి సభ కొనసాగిస్తా అని చంద్రబాబు అనడం, అధికారంలోకి రావాలన్న తన ఆరాటంకు నిదర్శనం అని ఎద్దేవా చేశారు. మంచి చెడ్డలు లేకుండా, అయ్యో పాపం మన కోసం వచ్చి చనిపోయారు అని లేకుండా అలా సమావేశం కొనసాగించడం బాధాకరమని, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇరుకైన సందుల్లో, చిన్నచిన్న జంక్షన్లలో ఇలాంటి ఘటనలు జరిగే అవకాశం ఎక్కువ ఉంటుందని, అలాంటి చోట్ల ఇలాంటి సమావేశాలు అనుమతి ఇవ్వకూడదని మీడియా ద్వారా సీఎస్, డిజిపి, కలెక్టర్లు, ఎస్పిలను కోరారు. ఇలాంటి ఘటనలు జరిగే ఆస్కారం లేని విశాలమైన ప్రాంతాల్లో మాత్రమే అనుమతులు మంజూరు చేయాలి సూచించారు. ఈఘటనలో 8మంది చనిపోవడం దురదష్టమని, ప్రభుత్వం తరపున చింతిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా నారా లోకేష్ పాదయాత్రపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని పేపర్లో చూసానని, అందులో ఆశ్చర్యం లేదని అన్నారు. రోజు 10కిలోమీటర్లు నడవడం ఆయన ఆరోగ్యానికి మంచిదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజకీయాల్లో ప్రజలు ఏ విధంగా స్పందిస్తారు అనేది ప్రధానమని, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి, ఇన్నేళ్ళు ప్రతిపక్ష నాయకుడిగా ఉండి ఆయన తండ్రి ప్రజలకు ఏం చేశారని ఇప్పుడు వారు స్పందిస్తారని ప్రశ్నించారు. గతంలో 30 ఏళ్లు పుంగనూరు ఒకే కుటుంబం చేతిలో ఉందని, వారు అభివద్ధి చేసుంటే ఈ రోజు ఇలా కష్టపడే పరిస్థితి ఉండేది కాదని అన్నారు. ఇప్పుడు ఇంత పెద్దస్థాయిలో అభివద్ధి చేస్తున్నామని, వారు అన్ని అభివద్ధి కార్యక్రమాలు చేసుంటే ఇప్పుడు మనకు చేయడానికి ఏమి ఉండేది కాదని పేర్కొన్నారు. ఇదేవిధంగా చంద్రబాబు, లోకేష్ రాష్ట్రం గురించి కానీ, రాష్ట్ర ప్రజల గురించి కానీ పట్టించుకోవట్లేదని, కేవలం అధికారంలోకి రావడం కోసమే చూస్తున్నారని విమర్శించారు. లోకేష్ పాదయాత్రకు, జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉంటుందని, లోకేష్ పాదయాత్ర గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. కేవలం జగన్ మోహన్ రెడ్డి గారికి నమ్మకంగా ఉన్నమానే తనపై ఎల్లో మీడియా విషప్రచారం చేస్తుందని వివరించారు. మరోపక్క చౌడేపల్లి మండలంలో మొదటి రోజు పల్లెబాట కార్యక్రమంలో బాగంగా పలు ప్రారంభోత్సవాలు చేశారు. ఏ కొత్తకోటలో గ్రామ సచివాలయం, వైఎస్సార్ వెల్నెస్ సెంటర్లు ప్రారంభించారు. అలాగే దుర్గాసముద్రంలో ఆర్బికే, చారాలలో వెల్నెస్ సెంటర్, బయపల్లిలో అంగన్వాడీ భవనం ప్రారంభించారు.

జిల్లాలో పకడ్బందీగా రీసర్వే



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఇన్చార్జి కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం కింద జిల్లాలో 253 గ్రామాల్లో రీసర్వే మొదలు పెట్టి 139గ్రామాలలో పూర్తి చేశామని, ప్రస్తుతం 114 గ్రామాలలో రీసర్వే జరుగుతున్న దని, 764 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి చేయగా, 59 గ్రామాలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం, రీసర్వే, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ జి.సాయిప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి ఇంచార్జి కలెక్టర్ జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పర్వీన్, సంబంధింత అధికారులు పాల్గొన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకంలో భాగంగా జిల్లాలో రీసర్వే పనులు త్వరితగతిన చేపట్టేలా అన్నిచర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో 253 గ్రామాల్లో రీసర్వే మొదలుపెట్టి 139 గ్రామాలలో పూర్తిచేశామని తెలిపారు. ప్రస్తుతం 114 గ్రామాలలో రీసర్వే జరుగుతున్నదని, 764 గ్రామాల్లో డ్రోన్‌సర్వే పూర్తిచేయగా, 59గ్రామాలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఫీల్డ్ పిఓఎల్ఆర్ మిగులు గ్రామాలలో ప్రారంభించామని 253 గ్రామాలకు విలేజ్ మ్యాప్‌లు కూడా రావడం జరిగిందని తెలిపారు. 114 గ్రామాల్లో గ్రౌండ్ టు థింగ్ వేగంగా చేపడతామన్నారు. రీసర్వే కింద ఎంపిక చేసిన గ్రామాల్లో గ్రౌండ్ టుథింగ్ అనంతరం గ్రౌండ్ వ్యాలిడేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన చేపట్టడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లో గ్రౌండ్ టు థింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ తదితర అన్ని ప్రక్రియలను జనవరి 20వ తేదీలోపు పూర్తి చేసేందుకు అన్నివిధాలా చర్యలు చేపడతామని అన్నారు. రీసర్వేకు సంబంధించి జిల్లా, మండల, క్షేత్రస్థాయి అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందని, అందులో రీసర్వేపై పూర్తి అవగాహనను పెంపొందించామని రీసర్వేను వేగవంతంగా చేస్తామని ఇన్చార్జి కలెక్టర్ వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

'రైతుల భూములకు హక్కులు కల్పించాలి'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో రైతుల సమస్యలపై ఏపీ రైతు సంఘం చిత్తూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తుపాన్‌లో నష్టపోయిన రైతులకు సమగ్రమైన సర్వేచేసి నష్టపరహారం చెల్లించకపోవడం దుర్మార్గమని, వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రైతులు అనుభవంలో ఉన్న భూములకు భూహక్కులు కల్పించకుండా రెవెన్యూ అధికారులు ఇబ్బందులు గురిచేస్తున్నారని రైతులకు సర్వేలు చేసి భూహక్కులు కల్పించాలని కోరారు. జిల్లాలో అత్యధికంగా పండిస్తున్న టమోటా, మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం రైతుసంఘం ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, రైతు సంఘం నాయకులు హరి, సుబ్రహ్మణ్యం, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

శతాబ్దాల చరిత్ర గల 'దొరచెరువు'

కమాండ్ల నుండి నీరు ప్రవహిస్తున్న దశ్యం

ప్రజాశక్తి- గంగవరం: ఎన్నో శతాబ్దాల చరిత్ర గల చెరువు దొరచెరువు. దీనినే శంకర్ రాయలపేట చెరువు అని కూడా పిలుస్తుంటారు. అప్పటి పుంగనూరు దొరబారులు ఈ చెరువు కట్టించడం వలన దీనికి దొర చెరువు అని పిలుస్తుంటారు. 1795లో ఈ ప్రాంతాన్ని పుంగనూరు దొరవారైన శంకర్ రాయులు ఏలుబడిలో ఉండేది. ఈయన కర్ణాటక రాష్ట్రం ములబాగాలు మీదుగా పలమనేరు నియోజకవర్గం నుంచి తమిళనాడుకు వెళుతున్న కౌండిన్య నదినీరు వృథా కాకుండా ఇక్కడ ఆనకట్ట నిర్మాంచాలనే ఉద్దేశ్యంతో పనులు ప్రారంభించారు. అయితే ఆ ప్రాంత ప్రజలు ఆనకట్ట వలన తమ గ్రామాలు నీటిపాలయ్యే ప్రమాదం ఉందని భయంతో కాలినడక నవాబుల వద్దకు వెళ్లి ఆనకట్ట వద్దని లిఖితపూర్వకంగా ఇవ్వడంతో అప్పుడు ఆ పనులు నిలిపివేశారు. అయితే మళ్లీ 1805లో పుంగనూరు దొరవారైన శంకర్ రాయులు నేరుగా సుల్తాన్ వద్దకు వెళ్లి మొరపెట్టుకోగా ఆనకట్ట చిన్నదిగా నిర్మించుకోవాలని అరబ్‌లో మంజూరు ప్రతాన్ని పంపారు. దీంతో పనులను ప్రారంభించి 1830లో పూర్తి చేసినట్లు చరిత్ర చెబుతోంది.

ఈ చెరువు పెద్దపంజాణి, గంగవరం మండలం కలిసి 1470 చదరపు హెక్టార్లు విస్తీర్ణం కలిగి ఉంది. ఈ చెరువు ఆయకట్ట కింద 14 గ్రామాలు వ్యవసాయం చేసుకోవడానికి పుష్కలంగా నీరు సరిపోతాయి. అదేవిధంగా ఈ 14 గ్రామాల వారు చెరువు నీరు వాడుకుంటున్నారు. 20 సంవత్సరాలకు ముందు నిండిన చెరువు ప్రస్తుతం ఏడాదిగా మొరవ వెళుతూనే ఉండటంతో ఈ ప్రాంత ప్రజలకు 15 సంవత్సరాల దాకా భూగర్భ జలాలు పుష్కలంగా ఉంటాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో వ్యవసాయ బోరు వేయాలంటే 800 నుండి 1000 అడుగుల వరకు వేసినా నీరు పడేది కాదు. అయితే ప్రస్తుతం కేవలం 20 అడుగులకే నీరు పైపులకు అందుతోంది. ఈ చెరువులు నిండితే ఈ చెరువు చుట్టుప్రక్కల 15 కిలోమీటర్ల పాటు భూగర్భ జలాలు ఇలాగే పుష్కలంగా ఉంటాయని మండల ప్రజలు చెబుతున్నారు. ఏది ఏమైనా దొరచెరువు ఒక్కసారి పూర్తిగా నిండి మొరవపోతే ఇక దాదాపు 15 సంవత్సరాల వరకు భూగర్భ జలాలు పుష్కలంగా ఉంటాయి రైతులు చెబుతున్నారు.

నీటితో నిండుగా ఉన్న దొరచెరువు

సస్యరక్షణతో మామిడిలో అధిక దిగుబడి సాధ్యం

జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి

రైతులకు అవగాహన కలిగిస్తున్న ఉద్యానశాఖ అధికారి

ప్రజాశక్తి- కార్వేటినగరం: మామిడి సాగులో సస్యరక్షణ పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూధన్రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మామిడి రైతులకు పూత, పిందె దశలో చేపట్టాల్సిన సస్యరక్షణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ పూత, మొగ్గలు తొందరగా అలాగే ఒకేసారి రావడానికి క్లోరిఫైరిఫాస్ 2 ఎంఎల్తో పాటు ఒక్క లీటర్ నీటితో లేదా 1.25 గ్రామ్ల బోరాన్‌ను 1 లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా తేనెమంచు పురుగు నివారణకు నీటితో కరిగే సల్ఫర్ 3 గ్రాములను ఒక లీటర్ నీటితో కలిపి, లేదా హెక్సాకొన జోర్ 2 ఎంఎల్ ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేయడం వల్ల తేనెమంచు పురుగు నశిస్తుందన్నారు. అనంతరం అనంతరరాజపేట ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రామయ్య మాట్లాడుతూ కాయదశలో పండు ఈగ నివారణకు కోతకు మూడు వారాలకు ముందు డెల్టామెత్రిన్ 10.5 ఎంఎల్ కు ఒక లీటర్ నీళ్లు లేదా వేపనూనె 2 ఎంఎంలు ఒక లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఎంపికి లతబాలాజీ, మండల కన్వీనర్ ధనంజయవర్మ, ఏఎంసి ఛైర్మన్ క్రిష్ణయాదవ్, సింగల్ విండో అధ్యక్షులు, లోకనాథరెడ్డి, ఎంపిడివో మోహన్ మురళి, వ్యవసాయ అధికారిణి హేమలత, ఏవొలు గాయత్రి, హిమాద్రి, రైతులు పలువురు ఉన్నారు.

కెరీర్ గైడెన్స్ శిక్షణా కార్యక్రమం

ప్రజాశక్తి- నగరి: చదువుకు పరమార్థం తగిన ఉద్యోగం, ఉపాధిని సంపాదించడం లేదా సష్టించడంలో ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్ తెలియజేశారు. కళాశాలలో కెరియర్ గైడెన్స్ సెల్, జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో కౌటిల్య పోటీపరీక్షల శిక్షణ సంస్థ సీనియర్ ట్రైనర్ ప్రియానంద్‌రెడ్డి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అనేక నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నాయని కావున పోటీపరీక్షలపై అవగాహనతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కౌటిల్య పోటీపరీక్షల శిక్షణ సంస్థ సీనియర్ ట్రైనర్ మాట్లాడుతూ దీర్ఘకాలిక లక్ష్యాలను ఏర్పరచుకోవాలన్నారు. నోటిఫికేషను వెలువడటం, పోటీపరీక్షల తీరు అందులో పోటీ మొదలగు ప్రాథమిక విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. ఇది తెలియక చాలా మంది క్రిందిస్థాయిలో లేదా నిరుద్యోగ మిగిలిపోతున్నారని అన్నారు. కావున విద్యార్థులు పోటీపరీక్షలకు సంబంధించిన జనరల్ స్టడీస్, జనరల్ ఇంగ్లీష్, అర్థమెటిక్, రీజనింగ్ వంటి అంశాలపై ప్రాథమిక అవగాహనతో మంచి ఉద్యోగాలు సంపాదించవచ్చని సూచించారు. కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ మురళి మోహన్ రెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ రాజు, రసాయన శాస్త్రం అధ్యాపకులు డాక్టర్ నరసయ్య, శివలక్ష్మి, పొన్నం బలం, జేకేసీ మెంటర్ లాల్ బాషా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ బడ్జెట్ ఏకగ్రీవం

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు మున్సిపల్ బడ్జెట్‌పై ఎలాంటి చర్చ జరపకుండానే ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు 25వ వార్డు కౌన్సిలర్ పూల త్యాగరాజు చెప్పారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఛైర్మన్ హలీంబాష అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా 2023 -24 బడ్జెట్ ప్రణాళికలను కౌన్సిల్ ముందు ప్రవేశ పెట్టడం జరిగింది. 2022 -23 రివైజ్డ్ బడ్జెట్ అంచనాలు రూ.30,83, 96,756, ఖర్చు రూ.26, 34,58000, ముగింపునిల్వ రూ.4,49,38,756 కాగా 2023-24 బడ్జెట్ అంచనాలు మొత్తం రూ.37,14,84,556, ఖర్చు రూ.32,77,78,000లు, ముగింపు నిల్వ రూ.4,37,06,556లు చూపడం జరిగింది.

గత ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే ఈ ఏడాది మరో ఏడు కోట్లు అదనంగా ఆదాయ మార్గం ద్వారా పెరిగినట్లు తెలిపారు. బడ్జెట్ ప్రతిపాదన చేయగా కౌన్సిలర్ పూల త్యాగరాజు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరులోని ట్రేడ్ లైసెన్స్ వివరాలు తెలపాలని గత మూడు సంవత్సరాలుగా ఏ విధంగా వసూలు చేశారు, లైసెన్స్ తగ్గాయా పెరిగాయా వారి వివరాలు తెలపాలని కోరారు. దీనిపై మేనేజర్ రసూల్‌ఖాన్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి వార్డువైజు బాధ్యతలు కేటాయించి ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేయాలని చెప్పినట్లు తెలిపారు. 17వ వార్డు కౌన్సిలర్ జి.రెడ్డమ్మ మాట్లాడుతూ పన్ను వసూలు ఐదు వేలు, 10 వేలు, బకాయి ఉన్న వారి వద్ద కఠినంగా వస్తువులు చేయడం, లక్షల రూపాయలు పన్ను బకాయిలు ఉన్నవారిని వదిలివేయడం జరుగుతుందని, అలా కాకుండా పన్ను లక్షల్లో ఉన్న వారిని కచ్చితంగా అడిగి వసూలు చేసి మున్సిపాలిటీ మరింత అభివద్ధి చేయాలని చెప్పారు. బడ్జెట్ సమావేశం ముగిసిన వెంటనే కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 18అంశాల అజెండాను కౌన్సిలర్ కాళిదాసు ఏకగ్రీవంగా అజెండాను ఆమోదిస్తున్నట్లు చెప్పారు. వైస్‌ఛైర్మన్లు సిఆర్.లలిత, కొండవీటి నాగేంద్ర, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

రీ సర్వేతో రైతుల భూ సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ హనుమంతు అన్నారు. మండలంలోని ముత్తుకూరు, కరసనపల్లి, చలమంగలం, రాయలపేట, గంకొండ, సుద్దగుండ్లపల్లి గ్రామాల్లో ఇప్పటికే రీ సర్వే పనులు పూర్తిచేశామని అయితే కోర్టు వ్యవహారాలు కుటుంబసభ్యుల తగాదాలు ఇలాంటి చిన్న చిన్న సమస్యలను ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పరిశీలించి తగుచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు కూడా రెవెన్యూ అధికారులు వ్యవసాయ పొలాల వద్దకు రీసర్వే కోసం వచ్చినప్పుడు వారి భూ రికార్డులను అధికారులకు ఇస్తే రికార్డులో నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ ఆంజనేయులు, వీఆర్వో సుబ్రమణ్యం, సచివాలయ సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

రీ సర్వేలో రైతుల భూ రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడిఓ

విజయ డెయిరీ పునఃప్రారంభించడానికి

దశల వారీ పోరాటం

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన వెంటనే సహకార రంగానికి మహర్దశ తెస్తామని చేసిన వాగ్దానం నీరుగారిపోయిందని, విజయ డెయిరీని అమూల్‌కు అప్పజెప్పడంతో తేటతెల్లమైందని పలువురు రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం చిత్తూరు విజయ డెయిరీ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో డెయిరీ పునఃప్రారంభించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు టి.జనార్ధన్, రైతు సంఘం నాయకులు హరిబాబు చౌదరి మాట్లాడుతూ 600కోట్ల పైగా ఆస్తులున్న విజయ డెయిరీని అమూల్ వంటి కార్పొరేట్ దిగ్గజాలకు అప్పజెప్పడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పథకం ప్రకారం సహకార రంగాన్ని నిర్వీర్యం చేస్తూ రైతాంగం కడుపు కొడుతోందని విమర్శించారు. చిత్తూరు జిల్లాలో 40శాతం రైతాంగం పాడి పరిశ్రమపైనే ఆధారపడి ఉన్నారని పేర్కొన్నారు. సహకార డెయిరీని 99 సంవత్సరాలకు కారు చౌకగా లీజుకి ఇవ్వడం ఈ ప్రభుత్వానికి హక్కు లేదని అన్నారు. డెయిరీని కాపాడుకొనే క్రమంలో న్యాయ పోరాటానికి సైతం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజన్ మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా లీటరు పాలకు రూ.4లు ప్రోత్సాహకం ఇస్తామని చెప్పి మరచిపోయారని, రాబోయే ఎన్నికల్లో రైతాంగం ఆ పార్టీని మట్టికరిపిస్తుందని తెలిపారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మునిరత్నం నాయుడు, ఏఐటియుసి నాయకులు గోపినాథ్, మణి, మోహన్ రెడ్డి, మనోజ్ రెడ్డి, విజయ గౌరీ, జమిలాబి, జ్యోతి, రాజేశ్వరి పాల్గొన్నారు.

భూసేకరణ పనులు వేగవంతం చేయండి

ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రహదారుల నిర్మాణ ప్రాధాన్యతను అధికారులు గుర్తించి భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపులు చేపట్టి రహదారుల నిర్మాణాల వేగవంతానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర రోడ్డు రవాణా మరియు ఆర్అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ పిఎస్.ప్రద్యుమ్న సూచించారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుంచి రాష్ట్ర రోడ్డు రవాణా మరియు ఆర్ అండ్ బి సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్‌లతో, జాయింట్ కలెక్టర్‌లతో ఎన్‌హెచ్ఎఐ, ఆర్ అండ్ బి అధికారులతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుండి ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎన్‌హెచ్ పిడి.ప్రశాంత్, ఆర్ అండ్ బి ఈఈ సలీం పాల్గొన్నారు. సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణాలకు రూ.50వేల కోట్లు అందుబాటులో ఉందని భూసేకరణ, పరిహారాల చెల్లింపు పూర్తిచేసి ప్రారంభంకాని రహదారులను ప్రారంభించాలన్నారు. అలాగే పురోగతిలో ఉన్న రహదారులు వేగవంతం చేయాలని సూచించారు. చిత్తూరు- తచ్చూరు రోడ్డుకు సంబంధించి మూడో ప్యాకేజీ పనులను జనవరి 3నాటికి ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు ఇన్చార్జి కలెక్టర్ వివరించారు. అలాగే చిత్తూరు జిల్లాలో బెంగుళూరు - చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకు సంబంధించి 85కి.మీలకు గానూ 4 ప్యాకేజీలు ఉండగా అందులో మూడు ప్యాకేజీలు చిత్తూరులో ఉన్నాయని, భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని వివరించారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో పురోగతి సాధించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో వేగవంతంగా పురోగతి సాధించేలా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని, అన్ని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి సూచించారు. గురువారం సచివాలయం నుంచి ఎస్డీజి గోల్స్, అనీమియా, ఏపీపీఎస్సీ గ్రూప్1 పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ అనీమియాతో బాధపడుతున్న వారికి అవసరమైన పౌష్టికాహారం అందించాలన్నారు. పాఠశాలలో డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ మరియు వార్డు సచివాలయ వ్యవస్థ స్కూల్ డ్రాప్ ఔట్ అయిన పిల్లల మీద ప్రత్యేకదష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించడానికి గాను బైజూస్ సాంకేతికతో కూడిన టాబ్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. సదరు టాబ్స్‌ను అందరీ విద్యార్థులకు అందేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల నిర్వహణకు గాను స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్ ఖాతాలు తెరవని వారు ఖాతాలు తెరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రసవించిన మహిళల నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలన్నారు. జనవరి 15వ తేదీ నాటికి అంగన్వాడీ కేంద్రాలలో హెల్పర్స్, అంగన్వాడీ వర్కర్స్ పోస్టులు నియామకానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జనవరి 8వ తేదిన వివిధ జిల్లాలో నిర్వహించే ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

అవార్డు అందుకున్న రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి- పుంగనూరు : కేంద్ర మంత్రి చేత భారత్ యూత్ అవార్డును ప్రముఖ పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్ అందుకున్నారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో గురువారం అవార్డును కేంద్ర మంత్రి పగ్గాన్ సింగ్ కులస్తే, డెన్మార్క్ రాయబారి ఫ్రేడిస్రేన్ చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగింది. రామచంద్ర యాదవ్ చేపట్టిన సేవా కార్యక్రమాలు గుర్తించి భారత్ యూత్ అవార్డుకు ఎంపికైనట్టు ఆర్‌సివై టీం సభ్యులు తెలిపారు. ప్రతి ఏడాది అన్ని రాష్ట్రాలలో చేపడుతున్న సామాజిక సేవాకార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేస్తారని వారు తెలిపారు. దేశంలో వివిధ రంగాలలో అందించిన సేవలను గుర్తించి భారత్ గౌరవ్ ఫౌండేషన్ వారు భారత్ యూత్ అవార్డుకు ఎంపిక చేశారని తెలిపారు. రామచంద్ర యాదవ్‌కు ఈ అవార్డు రావడం సంతోషించదగ్గ విషయమని పలువురు అభినందనలు తెలియజేశారు.

ఎంపీడీవోకు సన్మానం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: నూతన ఎంపీడీవోగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ విశ్వనాథ్‌ను గురువారం మండల ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న భాస్కర్ ఇన్చార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించారు. ఒంగోలులో ఎస్సీ కార్పొరేషన్‌లో విధుల్లో ఉన్న శ్రీనివాస విశ్వనాథ్ పెద్దపంజాణి ఎంపీడీవోగా మండలానికి బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా మండల కన్వీనర్ బాగారెడ్డి, వైస్‌ఎంపీపీ జీడీ బాబు, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సర్పంచులు రమేష్ బాబు, హరినాథ్, రవికుమార్, అఖిలా జాఫర్, మాజీ ఎంపీటీసీ ప్రసాద్‌రెడ్డి మర్యాదపూర్వకంగా ఎంపీడీవోని కలసి సన్మానించారు.

విద్యార్థులకు 701 ప్లేట్లు వితరణ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని 403 మంది విద్యార్థులకు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 298 మందికి 701 స్టీల్ ప్లేట్లు పంపిణీ చేసినట్లు జెడ్‌పిటిసి కేశవులు తెలిపారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మఒడిలో భాగంగా తన వంతు సహాయంగా వాసున్న అండ్ అమరనాథ్ యువసైన్యం పేరుతో ప్లేట్లు అందించినట్లు కేశవులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి మొగసాల రెడ్డప్ప, సర్పంచ్ వెంకటేష్, ఎంఈఓ సాయిలీల, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫెడరల్ వ్యవస్థను కాపాడండి.. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయండి..

అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ నిరసన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం నిర్వీర్యం చేస్తూ ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నదని జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజన్, సహాయ కార్యదర్శి టి. జనార్ధన్ పేర్కొన్నారు. సిపిఐ జాతీయ కమిటీ పిలుపుమేరకు చిత్తూరు అంబేద్కర్ విగ్రహం వద్ద నగరకమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ ఈదేశంలో అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువు రాజ్యాంగానికి మద్దతు పలుకుతూ దేశంలో కల్లోలాలు సష్టిస్తోందని పేర్కొన్నారు. గవర్నర్ల వ్యవస్థ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించక కేంద్రం తొత్తులుగా ఉంటూ రాష్ట్ర అధికారాలలో జోక్యం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కేరళ, తమిళనాడు, తెలంగాణ గవర్నర్లు దూకుడుగా వ్యవహరిస్తూ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. సిపిఐ నగరకార్యదర్శి వీసీ గోపీనాథ్, సీనియర్ నాయకుడు మణి, మునిరత్నం నాయుడు, విజయ గౌరీ, జమిలాబి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

'ఆర్‌కే'లో ఘనంగా మేనేజ్‌మెంట్ డే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక ఆర్‌కె డిగ్రీ కళాశాలలో గురువారం మెనేజ్‌మెంట్‌డే 2022 ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల కరెస్పాండెంట్ డికె బద్రినారాయణ, ఆర్కెటెక్ట్ డెవలమెంట్ ఆఫీసర్ నవీన్‌కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిబిఎ విద్యార్థులకు ఫైనాన్స్ ఐటి హాస్పిటాలిటీ, ఆడ్మినిస్ట్రేషన్, మానుఫ్యాక్టరింగ్, మార్కెటింగ్, ఇన్స్యూరెన్స్ సేల్స్ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలున్నాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని చెప్పారు. విద్యార్థులకు క్విజ్, ప్రోడక్ట్ లాంచింగ్, కేస్‌స్టడీ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు శోభన, ప్రసాద్, వైస్‌ప్రిన్సిపాల్ అజయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు జ్ఞాపికలను అందజేస్తున్న ప్రిన్సిపాల్ రమేష్‌బాబు

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: అమెరికా తానావారి సహకారంతో మండల కేంద్రంలోని బిపిఎన్ కాంప్లెక్స్‌లో గురువారం తానా మండల కోఆర్డినేటర్ భాష్యం వంశీ చౌదరి, మోహన్ నాయుడుల ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈశిబిరానికి 900 మంది హాజరు కాగా 52మందికి కంటి ఆపరేషన్‌లకు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి కడపలో కంటి చికిత్స చేనున్నట్టు తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు కుట్టుమిషన్లు, పేదవిద్యార్థులకు సైకిళ్ళు, 100మంది రైతులకు పనిముట్లు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆదర్శ రైతులను సన్మానించారు. ఎమ్మెల్సీ దొరబాబు, ఎన్నారైలు రవి పొట్లూరి సునీల్, పంత్ర మోహన్, ఈదర జోగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సుభాష్ నాయుడు, టిడిపి జిల్లా అధ్యక్షుడు నాని, మండల టిడిపి అధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, జయచంద్ర నాయుడు, సురేంద్ర నాయుడు, కోదండ యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

ప్రజాశక్తి- కుప్పం: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమాన్ని కుప్పం మండల పరిధిలోని గరిగచీనేపల్లి ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తులసమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాలలోని 8వ తరగతి చదువుతున్న 84 మందికి ట్యాబులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పూమలర్ అన్నాదొరై, పాఠశాల ఛైర్‌పర్సన్ సుమతి, విద్యార్థులు పాల్గొన్నారు.

రామకుప్పం: మండలంలోని కెంపసముద్రం, బగళనత్తం, మండల కేంద్రంలోని ఉర్దూస్కూల్, బాలికల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి నితిన్‌రెడ్డి, వైసిపి మండల కోకన్వీనర్ చంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, నేతలు సుగుణప్ప, థామస్, అప్పి, జేబీవుల్లా, పాఠశాల చైర్మన్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని కమ్మనపల్లి మోడల్‌స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న 82మంది విద్యార్థులకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు.

గుడిపల్లి: మండలంలోని ఓఎన్ కొత్తూరు గ్రామం అగ్రహారం హైస్కూల్‌లో గురువారం సర్పంచ్ దేవప్పనాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. మండల వైస్‌ఎంపీపీ శ్రీనివాసులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కందుకూరు మృతులకు టిడిపి నివాళి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నెల్లూరు జిల్లా కందుకూరులో నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో అపశ్రుతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, టిడిపి కుటుంబ సభ్యులైన ఎనిమిది మంది కార్యకర్తల మతి తీవ్ర విచారకరమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్రకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ తరపున రూ.10లక్షలు పరిహారం, వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆదుకోనున్నట్లు పేర్కొన్నారు. కష్టాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.

పలమనేరు: నెల్లూరు జిల్లా కందుకూరు ఘటనలో మతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పలమనేరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు తమ సంతాపాన్ని తెలియజేసి ఘన నివాళులు అర్పించారు. పట్టణంలో గురువారం సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, గ్యాస్ నాగరాజు, మదన్, లోకేష్, శ్రీనివాసులు, సుధాకర్, వెంకటరమణ, శంకరయ్య, నదీం, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్ల: నెల్లూరు జిల్లా కందుకూరులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమావేశంలో జరిగిన తొక్కిసిలాటలో మతి చెందిన టీడీపీ కార్యకర్తలకు కల్లూరులో గురువారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. మండల టీడీపీ అధ్యక్షులు కష్ణమూర్తి నాయుడు, గోపి నాయుడు, నూర్‌బాష, ఆన్సర్ బాష, రాజేష్ నాయుడు, రెడ్డిశేఖర్ నాయుడు, పూల రమేష్, మోహన్ దాస్, యుగంధర్, బాబు నాయుడు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్

అక్రమ మద్యం, రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి- వికోట: మండలంలోని బోయ చిన్నాగణపల్లె పంచాయతీ నాయకనేరి గ్రామంలో గురువారం అక్రమంగా నిల్వ ఉంచిన తమిళనాడు రేషన్ బియ్యాన్ని, కర్ణాటక మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఉదయం నుంచి నాయకనేరి గ్రామంలో ఉద్రిక్త వాతావరణం కొనసాగింది. చివరకు పోలీసుల రంగప్రవేశంతో గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంది. ఎన్నికలకు ఒకటిన్నర ఏడాది కాలం ఉన్న తరుణంలో ఇప్పటినుంచే గ్రామాల్లో రాజకీయ వేడి అలుముకొంటోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే గ్రామంలో గత రెండు రోజులుగా వైసిపి, టిడిపి వర్గీయుల మధ్య స్థలం విషయమై గొడవ జరుగుతుంది. ఈనేపథ్యంలో వైసీపీకి చెందిన కొంతమంది యువకులు టిడిపి నాయకుడు ఇంటి వద్దకెళ్లి ఆందోళనకు పాల్పడడంతో టిడిపి కార్యకర్తలు వారి అక్రమవ్యాపారని బట్టబయలు చేశారు. అక్రమ మద్యం, బియ్యం బస్తాలున్న విషయం తెలుసుకున్న వీకోట సిఐ ప్రసాద్‌బాబు గ్రామానికి చేరుకుని గ్రామంలో అక్రమంగా నిలువ ఉంచిన మద్యం కేసులను స్వాధీనం చేసుకున్నారు. బియ్యం నిలువలపై రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో ఆర్‌ఐ మోహన్‌రెడ్డి నేతత్వంలో 28 బస్తాల రేషన్‌బియ్యాన్ని సీజ్ చేసి పంచనామ నిర్వహించారు.

బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డ వాలంటీర్

ప్రజాశక్తి- శాంతిపురం: మండలంలోని అబాకలదొడ్డి పంచాయతీ వెంకటేషపురానికి చెందిన గ్రామ వాలంటీర్ శివయ్య (25) అదే గ్రామానికి చెందిన ఓ బాలికపై అఘాయిత్యానికి పాల్పడినట్టు బాధితురాలి తండ్రి సుబ్రహ్మణ్యం రాళ్ళబుదుగురు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన సిఐ డి.మునుస్వామి కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు వైద్య పరీక్షల అనంతరం తెలియజేస్తామన్నారు.

డ్రైవర్ సమయస్ఫూర్తితో తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: డ్రైవర్ సమయస్ఫూర్తితో పెనుప్రమాదం తప్పింది. వెదురుకుప్పం మండలం తిరుమలయ్యపల్లి పంచాయతీ చెంచుగుడి రెడ్డిపల్లి సమీపంలో చిత్తూరు 2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు చక్రం వీడిపోయింది. దీన్ని గమనించిన డ్రైవర్ సైడ్‌కి బస్సును నిలపడంతో పెనుప్రమాదం తప్పింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. సమయానికి డ్రైవర్ స్పందించి బస్సును పక్కన నిలపడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు, పలువురు డ్రైవర్‌ను అభినందించారు.

మధ్యాహ్న భోజనానికి తాజా కూరగాయలు వాడాలి

ఎంఈఓ రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి- పాలసముద్రం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకంలో ఇస్తున్న మధ్యాహ్న భోజనానికి తాజా కూరగాయలు వాడాలని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం మండలంలోని రంగాపురం, ఆముదాల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు మంచి పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం రోజుకో మెనూ ప్రకారం భోజనం అందిస్తోందన్నారు. అలాగే రోజు ఉడికిన గుడ్లు పెట్టాలని సూచించారు. భోజనం వండే నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు చేసిన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో భోజనం చేశారు.

'పద్యం తెలుగు వారి సొత్తు'

ప్రజాశక్తి- పలమనేరు : పద్యం అనేది తెలుగువారికి మాత్రమే సొంతమైన సొత్తు అని తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి అధ్యక్షులు పి.తులసీనాథం నాయుడు తెలిపారు. గురువారం స్థానిక గురుకుల పాఠశాలలో 500ల మంది విద్యార్థులకు నీతిపద్యాలు పుస్తకాలను ఉచితంగా పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్యాలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుతాయని వంద పద్యాలు నేర్చుకున్న పిల్లలందరకూ బహుమతులు అందిస్తానన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మజ, శ్రీపురం శీతారామయ్య, తాతయ్యనాయుడు, నరేంద్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీసమావేశం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అములుపై జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో 30వ తేదీ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సచివాలయంలో నిర్వహించనున్నట్లు ఎస్సీ సంక్షేమాధికారి రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొనాలని పేర్కొన్నారు.

ప్రచార కార్యదర్శిగా వెంకటాచలం

ప్రజాశక్తి- గుడిపల్లి: వైఎస్సార్‌సీపీ మండల ప్రచార కార్యదర్శిగా వెంకటాచలంను నియమిస్తూ ధ్రువీకరణ పత్రాన్ని ఎమ్మెల్సీ భరత్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటాచలం మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని తెలిపారు. అలాగే పార్టీ బలోపేతానికి అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ భరత్‌కు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



వెంకటాచలంకు ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్సీ

క్షయ బాధితులను పరామర్శించిన డిప్యూటీ డిఎంహెచ్‌ఓ

ప్రజాశక్తి- శాంతిపురం: జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ హరినాథ్ రెడ్డి మండల పరిధిలోని బడుగుమాకులపల్లిలో గురువారం క్షయవ్యాధితో బాధపడుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడుతూ వైద్యపరంగా జాగ్రత్తలను పాటించాలని, ధైర్యం కోల్పోకుండా మందులు సమయానికి తీసుకోవాలని సూచించారు. పిహెచ్‌సి వైద్యులు వంశీకష్ణ, సూపర్వైజర్లు శశికళ, కోదండపాణి సిహెచ్‌ఓ లతీఫ్ ఖాన్, ఏఎన్‌ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కరణం సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

కరణం సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను గురువారం సాయంత్రం మండలంలోని మొగిలి గ్రామంలో శ్రీకామాక్షి సమేత మొగిలిశ్వర స్వామి ఆలయంలో కరణం సంక్షేమ సంఘం అధ్యక్షులు జగదీశ్వర్ పిలై ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సభ్యులు చంద్రశేఖర్ పిలై, షణ్ముగం పిలై, రవీంద్ర ప్రసాద్, భాస్కర్ పిలై, వెంకటరమణ, శంకరన్, సభ్యులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

విగ్రహ స్థాపనకు భూమిపూజ

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ప్రతిష్టాపనకు గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో యోగి వేమారెడ్డి అసోసియేషన్ అధ్యక్షులు చెంగారెడ్డి, కార్యదర్శి జయప్రకాష్ రెడ్డి, కోశాధికారి అమరనాథరెడ్డి, సభ్యులు డాక్టర్ బాలాజీ రెడ్డి, శ్రీనాథరెడ్డి, కొండారెడ్డి, భాస్కర్‌రెడ్డి, విక్రమ ఆదిత్య రెడ్డి, మురళీ రెడ్డి, రెడ్డప్పరెడ్డి ఈశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.

నగరిలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- నగరి: నగరిలో ఆర్డీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు నగరి ఆర్డీవో కార్యాలయం దగ్గర యూనియన్ కార్యదర్శి బాషా అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. కోదండయ్య మాట్లాడుతూ ఆటో ట్యాక్సీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు షబ్బీర్ బాషా, శేఖర్, కార్మికులు పాల్గొన్నారు.

ముగిసిన గణిత దినోత్సవ వారోత్సవాలు

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): ఆంధ్రప్రదేశ్ గణితఫోరం, ఆప్‌కాస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి గణితోత్సవ వారోత్సవాలు గురువారం తిరుపతి నగర పరిధిలోని విశ్వం పాఠశాలలో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏపీయంఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు వెన్నెముక గణిత ఉపాధ్యాయులని రామానుజం అన్నారన్నారు. గ్రామీణ ప్రాంతం విద్యార్థులకు గణితంపై ఉన్న భయాన్ని పోగొట్టడానికి బోధిస్తున్నారన్నారు. ఆప్‌కాస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ కేడీ సారధి మాట్లాడుతూ తిరుపతిలో మొట్టమొదటిసారి రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం, సైన్స్ ప్రాజెక్టులకు ధీటుగా గణితం ప్రాజెక్టుల ప్రదర్శన ఏర్పాటును కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు రవిచంద్రబాబు, అరుణ శివప్రసాద్, రవిశంకర్, ఆనంద్, సురేష్, రవీంద్రరాజు, మురళీ, చంద్రశేఖర్, భాస్కర్‌రెడ్డి, మునిరెడ్డి, సాయికృష్ణ, వెంకటేశులు, మల్లిఖార్జున, అంజలీదేవి, చంద్రనాయుడు పాల్గొన్నారు.

వాహనాల వేలం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి నగర పరిధిలోని స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో(సెబ్)లో శుక్రవారం నేరాలలో పట్టుబడిన నాలుగు వాహనాలకు ఉదయం 10 గంటలకు బహిరంగ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు స్టేషన్ సీఐ తెలిపారు. వేలంలో పాల్గొన దలచిన వారు వారి ఆధార్‌కార్డును వెంట తీసుకురావాలని కోరారు.

కపిలేశ్వర పురోహిత సంఘం కమిటీ ఎంపిక

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): శ్రీ కపిలేశ్వర పురోహిత సేవా సంఘం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎంపిక చేసినట్లు తిరుపతి బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు, సంఘం గౌరవ సలహాదారుడు సంస్కార్ రాజేష్ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. సుమారు వంద మంది పురోహితులు కపిలతీర్థం ఆశ్రయంగా రెండు దశాబ్దాలుగా పిండ ప్రదానాలు, తర్పణాలు వంటి క్రతువులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. నగర పౌరులకు మంచి సేవలను అందించాలనే లక్ష్యంతో కమిటీగా ఏర్పడ్డామన్నారు. అధ్యక్షులుగా అధ్యక్షుడుగా డి.కష్ణమూర్తిశాస్త్రి, ప్రధాన కార్యదర్శిగా పి.విజయకుమార్‌శర్మ, కోశాధికారులుగా సత్యనారాయణశర్మ, డి.కష్ణశర్మతో పాటు 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నామన్నారు. తమ క్రతువులు నిర్వహణకు తాము చేసిన విజ్ఞప్తి మేరకు టీటీడీ అటవీశాఖ అధికారులు కొంత స్థలం కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాసులు, పారా హరికుమార్, అనిల్, శ్రీనివాస్ శర్మ, ఆలూరు సత్యనారాయణ శర్మ, శివశర్మ తదితరులు పాల్గొన్నారు.

మా స్థలాలను రోడ్డుపాలు చేస్తున్నారు

గొల్లవానిగుంట స్థానికుల ఆవేదన

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న మాస్టర్‌ప్లాన్ రోడ్డు నిర్మాణాల్లో వారికి అనుకూలంగా మార్చుకొని తమ స్థలాలను రోడ్డుపాలు చేస్తున్నారని గొల్లవానిగుంట వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రోడ్డుపాలవుతున్న తమ స్థలాలకు న్యాయం చేయాలని, దళితులని చిన్నచూపు చూడటం సరికాదన్నారు. కార్యక్రమంలో లీలమ్మ, చంద్రావతి, అమ్ములమ్మ, జయమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

BEFORE THE DISTRICT JUDGE COMMERCIAL COURT AT CHENNAI.
C.O.S No.1522 of 2022

1. Mr Nilesh B Shah
   S/o Mr Bhupendra Shah,
2. Mr Hitesh B Shah
   S/o Mr Bhupendra Shah,
   Both represents the Partnership Firm
   M/s Bearings & Bearings,
   As Partners, … Plaintiffs

Vs.

1. M/s Natems Sugar Private Limited,
   Rep. by its Director, House of Shalom,
   Plot No.13, Survey No.90/1, IInd Floor,
   Greenland Colony, Gachibowli,
   Ranga Redddy (D) 500032.
   Hyderabad, Telangana.
2. M/s Natems Sugar Private Limited,
   Rep. by its Director, Prudential Nagar,
   Koppedu Post, Nindra (M) Chittoor (D)
   517587 Andhra Pradesh. … Defendants

To
M/s Natems Sugar Private Limited, (D2)
Rep. by its Director, Prudential Nagar,
Koppedu Post, Nindra (M)
Chittoor (D) 517587 Andhra Pradesh.

Sirs,
The above suit filed by the Plaintiffs to recover the due amount Rs.4,47,238/-payable by you in respect of the goods purchased by you, is posted for your appearance on 09/01/2023 at 10.30 a.m. before the Hon'ble District Judge Commercial Court, Egmore, Chennai.
Take notice that if you fail to appear before the above Court, on 09/01/2023 at 10.30 a.m. the above suit will be decided exparte against you.

Date : 27/12/2022 **N. NAGU SAH,**
Chennai Counsel for Plaintiffs.